# దోపిడికి శక్తులకు మోడీ అభయం

- బిజెపి చంకదిగడం వల్లే బీఆర్ఎస్‌కు మద్దతిస్తున్నాం
- పోడు భూమి సమస్యపై మడమతిప్పితే బీఆర్ఎస్‌పై పోరాటం తప్పదు
- రాష్ట్రంలో సిపిఐ, సిపిఎంని ఎదుర్కొనే శక్తు ఎవరికీ లేదు
- ప్రజాపోరు బహిరంగ సభలో కూనంనేని



**శామ్, ఏప్రిల్18(కెరటం ప్రతినిధి)**

దేశ సంపదను యదేచ్చగా దోచుకుంటున్న దోపిడి శక్తులకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అభయమిస్తోందని, ప్రపంచ కుభేరుల జాబితాల్లో ఆదాని, అంబానీలాంటి ఈ దోపిడి దారుల స్థానాన్ని పదిలం చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. దేశ సమగ్రత, సమైక్యతకోసం, ప్రభుత్వాల హామీల అమలు కోసం, జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యంగా సిపిఐ చేపట్టిన ప్రజా పోరు యాత్ర ఐదో రోజైన మంగళవారం లక్ష్మి దేవిపల్లి మండలంలో కొనసాగింది. టేకులపల్లి మీదుగా సీతారాం పురం చేరుకున్న యాత్రకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సీతారాంపురం సభ అనంతరం ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా ఏజెన్సీ గ్రామమైన రేగళ్ళకు చేరుకుంది. గ్రామ పొలిమేరల్లో మోటార్ సైకిళ్ళతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రేగళ్ళ గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో కూనంనేని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోందని, రిజర్వేషన్లను నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. బిజెపి ప్రభుత్వం అత్యంత ప్రమాదకమైన పార్టీ అని, మళ్ళీ అధికారంలోకి వస్తే పేద, దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు బ్రతుకు ఉండదన్నారు.

అదేవిధంగా రాష్ట్రాల హక్కులను హరిస్తూ వాటిపై ఉక్కుపాదం మోపుతుందని ఆరోపించారు. ప్రతిపక్షాలను అణచివేయలనే ఉద్దేశంతో ఈడీ, సీబీఐ, ఇన్కంటాక్స్ వంటి సంస్థలను చెప్పుచేతల్లో పెట్టుకొని ప్రతిపక్షాలపై ఉసిగొల్పుతున్నారని విమర్శిం చారు. విద్మేశాలతో దేశాన్ని విడగొడుతూ పబ్బంగడుపు కునేందుకు కుట్ర చేస్తున్న బిజెపిని సాగనంపాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ తన పాలనలోని లోపాలను సరిదిద్దుకోవాలన్నారు. ఒకప్పుడు బిజెపి చంకనెక్కిని బీఆర్ఎస్ ప్రస్తుత పరిస్థితిలో బిజెపిక వ్యతిరేకంగా పోరాడుతుండటం వల్లే బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నామని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తే కేసీఆర్పై పోరాటం చేయకతప్పదన్నారు. కమ్యూనిస్టు పార్టీల వత్తిడి మేరకు పోడు సమస్య పరిష్కారానికి సిఎం ముదుకొచ్చి సర్వేపనులు పూర్తి చేయించాడని, హక్కు పత్రాలు ఇవ్వకుండా మడమ తిప్పితే గిరిజన, గిరిజనేతర పోడు రైతుల పక్షాన కేసీఆర్ను నిలదిస్తామని స్పష్టం చేశారు. లక్ష్మి దేవిపల్లి మండలంలో అనాదిగా అంబసత్రం భూములు సాగుచేసుకుంటున్న పేద రైతులకు ఆ భూము లకు హక్కులు కల్పించి, రుణ, రైతు బంధు అమలు చేయా లని, మైలారం రాగిగనులు పునప్రారంభించి ఇక్కడి పేదల కు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సిపిఐ, సిపిఎంని ఎదుర్కొనే శక్తి ఏ పార్టీకి లేదని, ఎవరు అధికారంలోకి రావాలన్నా కమ్యూ నిస్టుల గడప తొక్కాల్సిందేనని పునరుద్ఘాటించారు. సిపిఎం జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, నాగేశ్వర్ రావు తదితరులు యాత్రకు సంఘీభావం తెలిపి సభలో మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్రావు, ఏపూరి బ్రహ్మం, వై.శ్రీనివాసరెడ్డి, మున్నా లక్ష్మి కుమారి, చంద్రగిరి శ్రీనివాసరావు, ఆకోజు సునీల్ కుమార్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, కె. రత్నకుమారి, ధీటి లక్ష్మి పతి, కంటెం శ్రీనివాస్, శివకృష్ణ, మువ్వా రామలక్ష్మి, మామిడాల ధనలక్ష్మి, సోందే కుటుంబారావు, ఐల్లా సాయికుమార్, కంటెం సత్యనారా యణ, దేవరడ్ల రాంబాబు, జలీల్పాషా, నూనావత్ గోవిం దు, దార శ్రీనివాస్, జర్పుల ఉపేందర్, పడిగ భవాని, పారుపర్తి రాజు, జనార్ధన్, లాలు, మోహన్, ప్రభు, మాడెం ప్రసాద్, సాపావట్ రవి, బిక్కులాల్, పూనెం ఆదినారాయణ, కబీర్ దాస్, బాలు, కొర్ర రామా, గుగులోత్ రవి, రాము, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.






# రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**శామ్, ఏప్రిల్18(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో రంజాన్ పండుగ సందర్భంగా మాజీదుకు విందు కొరకు మజీదులకు 25 వేల నగదు, ముస్లిం సోదరులకు తోఫాలను కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమన్నారు. అన్ని మతాలను, అన్ని వర్గాలను సమానంగా చూసి వారి అభ్యుదయం కోసం కృషి చేస్తానని తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గం లోని ముస్లింలకు తోఫాలను పంపిణీ చేయడమే కాకుండా ప్రతి మసీదుకు ఎంతో కొంత ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. పదవి ఉన్న, పదవి లేకున్నా గత 40 సంవత్సరాల నుండి హిందూ, ముస్లిం, క్రిస్టియన్ల సంబరాలలో పాల్గొని వారికి శుభాకాంక్షలు అందిస్తున్నానని పేర్కొన్నారు. 40 సంవత్సరాల లో అన్ని వర్గాలకు, అన్ని మతాలకు అభివృద్ధి అందించిన ఘనత తనదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో



కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఎంపీపీ భూక్యా విజయలకి,తాసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో తలకు వెంకటలక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్, శివాలయం కమిటీ చైర్మన్ అన్నపురెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, ఎంపీటీసీలు పెద్దమల్ల శోభారాణి, బత్తుల మానస, ఎస్.కె మీరాభి, సర్పంచులు భూక్యా రవికుమార్, భానోత్ రాందాస్, బానోత్ లలితా జయత్రామ్, బూరుగు ఇస్తారయ్య, గూగులోతు మంగణ, మాజీ సర్పంచ్ వేములపల్లి సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రెడ్డెం తులసిరెడ్డి, పెద్దమల్ల నరేందర్, బైరు సాంబయ్య, భూక్యా శోభన్, చెరుకూరి వెంకటేశ్వరరావు (కొండ), చల్లగుండ్ల రామారావు, బోడ రవికుమార్, మాలోతు కుమార్, కసనబయిన నరసింహారావు, రాము, ముస్లిం పెద్దలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న నాగా సీతారాములు

**శామ్, ఏప్రిల్18(కెరటం ప్రతినిధి)**

రంజాన్ పవిత్ర మాసంలో ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. మంగళవారం కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరంలోని జామియ మసీద్ లో ముస్లిం సోదరులతో పాటు ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ 30 రోజులపాటు ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని, ఉపవాస దీక్ష ముగిసే సమయం వరకు నిష్ఠగా ఉంటు చేసే ప్రార్ధనల వల్ల సమస్త మానవాళికి శాంతి చేకూరుతుందనే విశ్వాసంతో చేసే ఉపవాస దీక్షల విరమణ ఇఫ్తార్ విందులో పాల్గొనటం తన అదృష్టమన్నారు. రాబోయే రంజాన్ పండుగను ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలనికి కోరుతూ ముస్లిం ప్రజలకు ముందస్తుగా ఈదుల్ ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామవరం జామియ మసీద్ కమిటీ సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.